కథానిక:

# పిన్ని - బాబాయి

## శ్రీ కందుకూరి లింగరాజు

డ్రెస్సు పట్టిన కంఠంలా కొమ్మ నడుమున్నై.

నాలుగు బొమ్మలు, వెన్నెల నీడల్లో సాగుతున్నై. మెరిసే మిణుగురు పురుగు కళ్ళల్లో గుచ్చుకుంటూ, నెమరకు తెప్పిస్తోంది, జరిగిన కాలాల్ని. సంగీతచెట్లు ప్రియురాలి సిగలో మల్లెల్లా వొద్దును కావలించుకున్నాయి.

రెండైదులు గూళ్ళు, వెలుగు చీకట్లల్లా రంగులు వేసుకున్నాయి. ఎర్ర సిపాయిలా సునిశిత్వపు కవిత్వం పంచపాండవుల్లో నొక్కకుంటోంది. పీదినగాలి గాలిబుడగల్లా వాసనల్ని చల్లుతోంది.

"మధురంగా వుందికాదూ లక్ష్మీ!...రోజూ ఇల్లాంటి రాత్రిళ్ళల్లో నీతో... మౌనంగా నడుద్దామని...మాట్లాడుదామని...కోర్కెలు చిమ్ముతుంటాయ్!"

నవ్వింది. 'నాకూ అంతే' అన్నట్టే శబ్దం చీకట్లల్లోని వెన్నెల్ని చూస్తోంది. దొరికిన వాతావరణాన్ని సన్నిధంలో కృతజ్ఞత చూపుతుంటూ' ముసలిమా-ట్రన్లకి యువకరక్తాల వేడి తెలియదేమో!

"నిన్నరాత్రి వచ్చే. మందారాల్లో నువ్వు నడిచినట్టే అనుకుని గేటు దగ్గర కూర్చున్నా... కాని రాలేదు. ఒస్తావేమో అని ఎంత ఆశించేననుకున్నావ్...ఎన్నాళ్ళో..."

తర్వాత...అడుగు ఆలోచనతో పడుతోంది. విపరీతభావాల్కి సమాధానం అందులో వుంది. అది ఏమిటో తెలిసివున్నా, అతని నోటమ్మటే వినాలన్న ఆశ, ఆనందం. చంద్రుడు చెట్ల ఆకుల్లో సరసాలాడుతున్నాడు; అనుకుంది, చూచింది...ప్రక్క రోహిణి రూబీలా మెరుస్తోంది.

'అమ్మకి ఉత్తరం. వ్రాసే. అంతా నిన్ను గురించే. చదువుకున్నదానివి. ఉద్యోగం చేస్తున్నావ్. మంచిదానివి. గుణవంతురాలివి. పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నది...అని...ఎన్నో ...కాని లక్ష్మీ...అప్పుడే మాటలే సరిపోలేదు. నిన్ను గురించి వ్రాయడంలో......"

'అల్లాగా' చెట్ల నీడల్ని ప్రశ్న వేసినట్టే నవ్వుతూ గోరింటాకు వేళ్లని నెమ్మదిగా ఒత్తుకుంది. ఎగిరే హృదయం ఎన్నాళ్ళకి తర్వాత ఆ ముక్క వినబోతోంది. ఎదురు చూచిన దివ్య ఘడియల్కి శృతి వేస్తోంది...'

'అమ్మ ఒప్పుకుంటుంది. నేనేం చేసినా, అంత తెలివి తక్కువగా, న్యూనత పడడాన్కి చేస్తానని అనుకోదు. నిన్ను చూడలేదు కాని, చూచివుంటే ఒక్క క్షణం కూడా ఒదిలిపెట్టి వుండదు. అసలు...నాతో మాట్లాడ నివ్వకుండా...సర్వం తనే అనుకుని ఐక్యం చేసుకుంటుందేమో అని కూడా భయమే..."

పునః కిలకిలమంది. చెట్టమీద దంపతులు మాట్లాడుకుంటున్నాయ్! నిద్రపోయే పిల్లలు కదలుతూ మూలుగుతున్నాయ్, ఆకలేసిన పిల్లాడిలా. పిల్లలు...

అనాథ జీవితంలో భుక్తి గడవకే, నర్సు ఉద్యోగంలో ప్రవేశించింది. మానవ హృదయాల్లోని బాధఅంతా తను చిరునవ్వుతూనే చూచింది. చిరునవ్వునే ఇప్పించి వాళ్ళని ఇళ్ళకి పంపింది. ప్రతిఫలంగా ప్రతీరోగి తనకి పళ్ళు కొన్ని ఇచ్చి కృతజ్ఞత చూపించే వెళ్ళేరు. వెళ్ళేటప్పుడు, వెయ్యేళ్ళు వర్ధిల్లమ్మా, పిల్లలతో"

నవ్వు వచ్చేది పిల్లలు...సంసారం తనకు జీవితంలో లేవనుకుంది. కాని, అనుకోకుండానే రాజా కలిసేడు. అతని మాటల్లో, చూపుల్లో, అచేతనురాలై పోయింది. అతని దగ్గరగా కూర్చుని, ఎన్నివత్సరాలైనా, ఆ మృదువుగా, జీవంతో జాలిగా మాటాడే శబ్దాన్ని వింటూనే కూర్చోవాలనిపించింది.

మొట్టమొదట్లో అతనూ, విద్యార్థుల హక్కుల కోసం పోరాటంలో లాఠీదెబ్బలు తినే ఆస్పత్రికి వచ్చేడు. ఆ రోజుల్లోనే...ఆ వారం పదిలోనూ...చిరపరిచితులైనట్లే అయిపోయేరు. ఎన్నో విషయాలు చెప్పేడు. అతనితో ఇంకొన్ని రోజులుంటేనే కవిత్వం రాయడాన్కి ఉపక్రమించేసునేమో అన్నట్టే అయింది.

అందరిలాగే అతనూ పళ్ళు పట్టుకొచ్చేడు. బంగీ విప్పుతున్నప్పుడే చేతులు వణికేయి సౌహార్ద్రత్వంలో. మడతలు విప్పింది. శ్రీమతి లక్ష్మిగార్కి కృతజ్ఞతతో...తెల్లటి కాగితంలో అంతకంటె ఎక్కువేమీ కన్పించలేదు.. ఏం పుస్తకమో కూడా తెలియకుండానే తెరిచింది...

నల్లగా పెద్దఅచ్చులో "Wisdom And Destiny" By Materlinck...'Wisdom And Destiny' ఆ రోజల్లా దాన్నిగురించే ఆలోచించింది.

అతని రాకలు ఎక్కువైయ్యేయి. తన ఆక్రోదన... ఈ నిరంతర రాకాయణి, బాధాతప్త అలసటకి విశ్రాంతిలాగే తట్టింది. ఏమిటో భావనలు, సంతోషంగా దీవిస్తూ వెళ్ళిన వారి దీవనలు, ఎదురుగా గిలిగింతలు పెట్టేవి. యవ్వనంతో ఉబికిన గుండెల్లో విచిత్రంగా చలిపెట్టేవి. శరీరం పరిపూర్ణఆశ్లేషాన్కి రాజాని నిరూపించమనేది.

చూస్తున్నకొలదీ, మాట్లాడినకొలదీ, తన ఊహల్లో దాక్కుపోయిన, భర్త, పిల్లలు, సంసారం-జీవం పోసుకొనేది. రోజు రోజుకూ ఆతనికోసం త్యాగంతో సిద్ధంగా కూర్చొనేది.

ఈ రాత్రి...ఇల్లాంటు రాత్రిళ్ళు ఎన్నో చాటుగా గడిచేయి...కథ జరుగుతూనే, మధుర స్మృతులని పల్లెలు, పట్నాల్లాగ, పట్నాలు పెద్దని క్రింద మార్చేసింది.

'అమ్మకి పిల్లలు కావాలిట...నన్ను ఏరోజు కారోజు ఎప్పుడు పెళ్ళి చేసుకుంటావు...నా ఇల్లంతా' పిల్లల్ని ఎప్పుడు తెచ్చిపెడతావు అనేది...కాని...' అతను సంక్షేపించి, వెలుగుల్లోని మొహం వైపు నవ్వుతూ చూచేడు...

ఉలిక్కిపడింది 'కాని...' తర్వాత అనుకుంది ఆశ్చర్యంగానే...

'పెళ్ళి చేసుకున్నా...నాకు పిల్లలు అక్కర్లేదు. వాళ్లు సుఖమైన సంసారాన్కి మిత్తిస్వరూపులు. అటు తల్లిని, ఇటు తండ్రిని కూడా దూరంచేసి హాలాహలంపోసే యమకింకరులు..."

లక్ష్మికి ఒక్కొక్క ముక్క హృదయంలో ములుకుల్లా గుచ్చుకున్నాయ్. తను ఏ జీవిలో అమరత్వం ఆపాదించుకుని, ఇన్నాళ్లు, స్వర్గసీమలు కల్పించుకుందో, ఆతనే, ఆ రాజాలో ఇంత రాక్షసత్వం మిళితం అయివుందా! ఎవరితో ఏ విధమైన అమృతం ఆశించి, పరిపూర్ణ శాంతి సుఖాలు అల్లుకుందో, అవన్నీ నీటి వ్రాతల్లా, గాలిబుడగల్లా ఇల్లా...ఇల్లా

ఆ మసక వెన్నెల్లో చూచింది. శరీరంమీద పడే ఆ చీకటి వెలుగులు, మానవుల్లో వుండే మంచీ, చెడ్డనీ నిరూపిస్తున్నై. క్షుంతవ్యత, అనురాగం కదలికల్లో సమాధులు నిర్మించుకుంటూ ఏడుస్తున్నై. పెరిగిన లతలు, మధుకలు పటాపంచలై, 'స్త్రీ'ని క్రూరంగా ఆపాదించే న్యూనత ఎదురు తిరిగ 'పురుష ప్రపంచాన్నే ద్వేషించు' అని ఎలుగెత్తుతున్నై.

"రాజా!" విరుద్ధభావాల కలయికతో స్వరించింది.

"కాదా లక్ష్మీ! స్త్రీ లావణ్యం, శోభ, అందం, అంతా బిడ్డకోసం మీద నైవేద్యం చేసేది కాదా?...అందుకనే నాకు పిల్లలక్కర..."

సగంలోనే అందుకునే "నాకూ వివాహం అక్కరలేదు. అందులోనూ నీలాంటి వాడితో. స్త్రీ భోగం, లాలన, అందం, నీ పశు దృష్టి తీర్చడాన్కి తయారైన, సృష్టింపబడ్డ బొమ్మ అనుకున్నావా? నువ్వు, నీ నీచస్వలాభాపేక్ష భావాల్తో, స్త్రీని బానిసగా ఉపయోగించుకుందామనుకున్నావా?...స్త్రీ, నీకు మల్లె సంసారాన్ని, పిల్లల్ని ద్వేషించే, మహమ్మారిలా చూచే, పశువు కాదు...ఆమె హృదయంలో ఎప్పుడూ, నిరంతరమూ మాతృస్థాన అలంకారాక్రోదన నిబిడీకృతమై అయివుంటుంది......"

వెనక్కు తిరిగింది. నరవనే నడిచింది. ఈ జీవితంలో మంచీ, చెడ్డా దిగనారినట్టే, కొండ చిలువల్లా నీడలు పాకేయి...

రక్తం విరిగిన తెలుపు వెన్నెల్లో ముసుకు వేసుకుంది. తెరచిన నోరు పాతాళబిలం నల్లబడింది. ఆశ్చర్యంతో కళ్ళు గుడ్లగూబలయ్యేయి.

"లక్ష్మీ!"

ఆగింది. తిరిగిన మడమ సగంలోనే "అటువంటి నీచభావాలుకల స్త్రీ నే వెతుక్కో... నేను ఎంతో ఆశించుకున్నా. మానవుడు ఆశించుకోవడంకూడా తప్పేమో...శెలవ్..." వెళ్ళిపోయింది.

నీడల్లో రాక్షసులు కీచురాళ్ళవుతున్నై. ఆతనికి బ్రతికివున్నాడో. నిర్జీవపు రాతిబొమ్మలా పాతుకుపోయేడో కూడా తెలియక...పురుష లక్షణం విస్లవంను, ద్వేషాన్ని, కోపాన్ని మొపూతపూస్తోంది...

"పిల్లలు...పిల్లలు..." గుప్పెళ్ళు మూతలు గట్టిగా పెట్టుకుంటూనే అడుగులు వేసేడు...నడిచేడు...కొన్ని జతలైన తర్వాతనే హృదయంలో వెలితి నిలపెట్టి అడుగుతున్నట్టయి ఆక్రోశించింది...

* * *

ఆ గడచిన వారంలోనూ రెండు ఉత్తరాలు వ్రాసేడు. ఇంకా వ్రాద్దామనుకున్నాడు. కాని ఆ రోజు తను హృదయాల్లో వుంచుకునే స్త్రీని బానిసక్రింద చెయ్యవలసిన విషయం, ఎత్తి చెప్పుకున్న సన్నివేశం, న్యూనతని, కుమిలింపును ఇచ్చి ముఖ్యడిక్రింద చేస్తోంది. రెండు ఉత్తరాల్లోనూ క్షమార్పణ వేడుకున్నట్లే వ్రాసేడు. జవాబు ఆ కబురుతో పరప్రసాదం అవుతుం దనుకున్నాడు...కాని విధి...వేరుగ వ్రాసిపెట్టింది.

తను ఇదివరకటిలా పూర్ణ సహకారంతో, ఉద్రేకంతో, ఉత్సాహంతో తన రాజకీయ చరిత్రల్లో వ్రాసుకోలేక పోయేడు. ఎదురుగా లక్ష్మి! ఆ నర్సు డ్రస్సులలో కూర్చుని నవ్వినట్టే అయ్యేది.

ఆ ద్వేషంలోని నవ్వుకూడా, తన పశుత్వాన్ని మార్చుకో...'సంసారం అంటేనే ఆభరణం. అది పుట్టుపూర్వీకులనుంచి వంశం తర్వాత పారంపర్యంగా వంశంలోకి వ్రాయబడింది. నీకు నీ వెంబడి...నాన్నా...బాబాయి!...అని చక్కటి నోటితో, ముద్దుగా వచ్చీరాని మాటల్తో, తప్పటడుగుల్తో పిలుస్తుంటే...ఎంత అమరత్వం వస్తుందో ఆలోచించేవా?...స్త్రీని ఓ ఆభరణం క్రింద, అందం కోసం, నీలో పసుకామంకోసం, భార్యగా చేసుకుంటూ ననుకుంటే ఎంత మృగానివో ఆలోచించేవా?" అన్నట్టే చెప్పేది.

లక్ష్మి! తన జీవితంలో అటువంటి వ్యక్తి రాలేదు. వచ్చినా తాత్కాలిక మోహం, కార్య సాఫల్యం కోసమే వచ్చి వెళ్ళిపోయేరు. అంటే ముట్టని దూరంలో వుండే లక్ష్మి నూత్నయుగారంభం, చైతన్యం, ఆవేదన కల్గించేట్లు చేసింది. దానికి ప్రతిఫలంగా, కృతజ్ఞతలో ఏమి ఇవ్వాలో అన్నదే ఆలోచనై పోయింది... మార్చింది. ఈ మార్పు తనకే అర్థం కాని సింహాసనంమీద కూర్చుని, తన భావాన్ని చేతల్ని, శరీరాన్ని త్రిప్పిస్తోంది. క్షణక్షణికం మరుపురాకుండా నృత్యం చేస్తోంది.

ప్రత్యుత్తరం వస్తుందని ఆశించే పోస్టాఫీసుకు వెళ్ళేడు. ఆ నీలిరంగు కవర్లో గుండ్రటి అక్షరాల్తో వస్తుందేమో అన్న ఉబలాటంతోటే ఎదురు చూచేడు...ఒకటి...రెండు...ఏడు... అన్ని రోజుల్లోనూ...నిరాశ చెందే ఎనిమిదవ రోజు వెళ్తుంటేనే దార్లో టెలిగ్రాం బంట్రోతు సలాంచేసి కవరు చేతుల్లో పెట్టేడు.

ఖంగారుగా ఆత్రుతలో నే విప్పేడు. "రాణికి చాలా జబ్బుగావుంది. వెంటనే బయల్దేరి రావలెను..." హృదయ స్పందన ఎక్కువలోనే గదికి బయల్దేరి, ఆశ, నిరాశల పవలింపుల్లోనే రైలు ఎక్కేడు

తనవూళ్లో దిగింతర్వాత ఆ అరమైలు దూరం త్వరగానే నడిచేడు. "రాణికి అంత ప్రమాదంగా వుందా? చావుబ్రతుకుల మధ్య..." ఇక తలంచుకోలేకనే...ఇల్లు మెట్లు ఎక్కేడు. వీథి అరుగుమీద రాణి కొడుకు తన చిన్నతమ్ముడితో వైకుంఠపాళీ ఆడుతున్నాడు...సావిట్లో పెద్ద కూతురు, చంటిదాన్కి పాలు పడుతోంది...

ఎక్కడనుండి చూచిందో అమ్మ వస్తూనే... "ఒచ్చేవా, నిన్న సాయింత్రం వరకూ నిలబడుతుందో లేదో అనుకున్నాం. ధైర్యపెట్టేసేం..." చెప్పింది...

"బాబాయ్...నాకు ఏం తెచ్చేవ్?..." అంటూనే మూడుకంఠాలు ఒక్కసారి ఎలుగెత్తేయి. రెండోవాడు కాళ్ళకి చుట్టుకుంటూనే "బందరు లడ్డూలు తెచ్చేవా బాబాయి"

'బాబాయ్!' ఒక్కసారి శరీరం అంతా పులకరించినట్టు అయ్యింది. నోరారగా ఆ ముక్క పిల్చుకోడాన్కి వాళ్ళకి జీవం పోసిన వ్యక్తి లేనేలేడు. ఒక తల్లిమాత్రం, భరిస్తూనే, వాళ్ళకి తల్లీ తండ్రీ కూడా అయిపోయింది. ఇప్పుడు ఆ తల్లే వీళ్ళకోసం దేవుడితో ఆయువు ఇంకా వుంచమని దెబ్బలాడుతోంది...

గదిలోకి వెళ్ళేడు. మంచంమీద ఎముకల పోగు గాలిని గట్టిగా పీలుస్తోంది. బాధతో మూలుగుతోంది. నెల్లాళ్ళక్రితం ఆ వ్యక్తినే ఇంటో తిరుగుతూ, కబుర్లు చెప్తూ, అమ్మకి సహాయం చేస్తూ చూచేడు. ముప్ఫయిరోజుల్లో జీవితమే ఇల్లా మారిపోయింది.

గుమ్మంలోంచే పిల్లలు బిక్కు బిక్కుమంటూ వాళ్ళమ్మ వైపు చూశారు. చంటిది 'అమ్మా' అంటోంది. పెద్దది...'నీకు లక్క పిడత ఇవ్వనా?' అంటూనే తీసుకవెళ్ళింది.

రాజాకి కళ్ళమ్మట నీళ్లు తిరిగేయి. ఆ ఎముకల ప్రోగే, రక్తహీనపు మృత్యుతెలుపులో 'వచ్చేవా?' అన్నట్టే చూచి కళ్ళు మూసుకుంది...

ఆరాత్రే...బాధపడి...ఆఖరికి చింతామణిములగాకు రసానికి కూడా లొంగక తన కర్మ వ్రాసేసుకుంది. ఆ చావు తెలిసి కూడనే 'పిల్లల్ని నీ మీద ఒదిలిపెడుతున్నా' అంటూనే, నలుగుర్నీ చూపించే శ్వాసపీల్చడం, బరువు అయినట్టే మానుకుంది...

నలుగురు పిల్లలు...

* * *

జీవితానికి కర్మసిద్ధాంతాన్కి ముడిపెట్టుకొనే సంతృప్తిపరచుకోవాలనుకున్నా, ఆత్మ తిరగబడుతోంది. ఆ నలుగురికి తనూ తన అమ్మా తప్ప ఇంకెవ్వరూ దిక్కులేదు. అటు తాతవైపు వారు ఈ భారాన్ని మొయ్యనేలేరు.

రోజులు గడచిన కొలదీ, వాళ్ళకి, కడ్డమ్మట నీళ్ళు 'అనాథల' ఎడ తిరుగుతుంటేనే, సపర్యలు చేసేడు...వాళ్ళను తనతో పూళ్ళు త్రిప్పేడు. పెద్దవాళ్ళకి చదువుచెప్పేడు. చిన్న దానికి హిందీ అక్షరాలు వ్రాసిఇచ్చేడు. ఆఖరుకు అలసిన అమ్మని లేపడం ఎందుకని చంటివానికి పాలు, రాత్రిళ్ళల్లో పట్టేడు.

రోజులు వారాలు అయ్యేయి. వాళ్ళు తెలియకుండానే తనకి సామీప్యంగా, దగ్గరగా వచ్చేస్తున్నారు. చంటిది తన దగ్గరనే కాని పడుకోనేది. రెండోవాడు 'బాబాయి నాకు రేపు రబ్బరుపాము కొనిపెడతాడోయ్' అని అన్నగార్కి దగ్గర గర్వంగా చెప్పేవాడు. పెద్దవాళ్ళిద్దరూ... కళ్ళల్లో 'అమ్మ' లేదన్న దుఃఖంతోనే 'బాబాయి'లో వూరార్చుకునేవారు.

కొత్త భావాలు విచిత్రంగా తన్నికట్టేస్తున్నై. తనో బ్రహ్మచారి. సంసారం అనే

[18 వ పేజీ చూడుడు]


## నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్స. తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసుచేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

**Bharat Kalyan Aushadhalaya.**
No 18, P. O Katri Saran, (Gaya)

సినిమా సమస్యలు:

# ఫిలిం పరిశ్రమలో ప్రభుత్వ జోక్యం

## ఎంతవరకూ ఉండాలి?

సి. సీతారామ్

పై శీర్షిక క్రింద డిశంబరు 24వ తేదీ సంచికలో "సినిమా మనిసి", సినిమా విషయిక మయిన ఒక ముఖ్యవిషయంపై తమ అభిప్రాయాన్ని చెబుతూ "భావస్వాతంత్ర్యానికీ, పరిశ్రమాభివృద్ధికీ భంగంకలుగకుండా వుండవలసినదే ఫిలిం పరిశ్రమలో ప్రభుత్వం జోక్యం విషయమై ప్రధానాంశంగావుండాలి" అని చివరికి అంగీకరిస్తూ, ఈ పరిశ్రమలో ప్రభుత్వం జోక్యం కల్గించుకోవడం, కేవలం, ప్రస్తుత పరిశ్రమాధినేతలుగా వున్నవారికి మంచి చిత్రాలు నిర్మించడానికి తగు ధైర్యం కల్గించవలసినదే నన్నట్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

సమగ్రంగా అతి ముఖ్యమయిన యీ విషయం గురించి యిక్కడ చర్చించడానికి, స్థలాభావంవల్ల, తగు అవకాశం ఉండదని తలుస్తాను, అయినప్పటికీ కొంతవరకయినా తరచి చూద్దాం.

ఇతర దేశాలలోని, అనగా సినిమా పరిశ్రమకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చిన అమెరికా వగైరా దేశాలలో తయారయిన చిత్రాలతో మన చిత్రాలు పోల్చిచూస్తే టెక్నికల్‌గా మన చిత్రాలు నూర్వయిదు ఏండ్లు వెనకబడిపోయాయని, అయిదవతరగతి కళావిహీనంగా కన్పిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ పరిస్థితికిగల కారణాలను పరిశీలించవలెనంటే కొన్ని పుటలు పట్టుతుంది.

ప్రపంచంలో నేడు అత్యుత్తమచిత్రాలు నిర్మిస్తున్నవి రెండు దేశాలు: అమెరికా, రష్యా. కారణాంతరాలవలన రష్యన్ చిత్రాలు మనదేశంలో తక్కువగా ప్రదర్శితమౌతున్నాయి. అమెరికన్ చిత్రాల ప్రదర్శనకు మాత్రం విరామం లేదు. ఈ రెండు దేశాల చిత్రాలకూడా అత్యుత్తమ శ్రేణికి చెందినవంటే ఎవరికీ అభ్యంతరం వుండదు. కథావస్తువులలో ఆయాదేశపరిస్థితులనుబట్టి విపరీతభేదము లున్నప్పటికీ టెక్నికల్‌గా రెండు దేశాలూ సమఉజ్జీలుగా తమ చిత్రాల్ని నిర్మిస్తున్నాయ్.

అయితే అమెరికాలో చిత్రనిర్మాణం ప్రతి యితరపరిశ్రమవలె ప్రభుత్వంచే నడపబడక ప్రయివేటుసంస్థల చేతుల్లోనే వుంది. కాని రష్యాదేశపు రాజ్యాంగం ప్రపంచంలో యితర ఏ దేశంలోకూడా అమలులో లేని ఒకనూతన విధానాన్ని అనుసరించి వుండడంవల్ల, అక్కడి ఫిలిం పరిశ్రమకూడా యే యితర దేశంలోవలె కాకుండా ప్రభుత్వంచేతనే నడపబడుతూ వుంది. ఈ పరిశ్రమ యీ రెండు దేశాలలో, ఒక దేశంలో ప్రభుత్వంచేత, ఒక దేశంలో ప్రయివేటుసంస్థల చేత నిర్వహింపబడుతూ వచ్చినప్పటికీ సమంగా అభివృద్ధిచెందింది. ఇది ఉదాహరణగా, పరిశ్రమ ఈ రెండువిధాలలో ఏ ప్రకారం నడుపబడినప్పటికీ పరిశుద్ధమయినమార్గాలు అనుసరింపబడినప్పుడు అభివృద్ధికి ఆటంకం లేదని తేటతెల్లమౌతుంది. అయితే యీ రెండు పద్ధతులలో ఏది అనుసరించినందువలన మనకు ఎక్కువ లాభకరమో అనే విషయాన్ని చర్చించడానికి ఆరంభిస్తే పెద్ద రాజకీయవాదంలోకి దిగవలసివస్తుంది. ముక్తసరిగా చెప్పాలంటే, సంయుక్తకృషివల్ల నిర్మితమయ్యే చిత్రాలవల్ల వచ్చే ఆదాయం ఏ ఒక వ్యక్తిచేతుల్లోనో, లేక ఏకొద్ది స్వల్పసంఖ్యాకులైన ధనికులసమిష్టిసంస్థలచేతుల్లోనో పడేకంటె ప్రజాప్రభుత్వ ఖజానాలో చేరితే బహుళప్రజోపయోగానికి అది ఉపకరించడానికి ఎక్కువ అవకాశం వుంటుంది.

ప్రభుత్వం యీపరిశ్రమలో జోక్యం కల్గించుకోనేవిషయంలో "సి.మా."కి కొన్ని వింత అభ్యంతరాలున్నాయ్. ఆయన ఊహాపథంలో సినిమా పరిశ్రమ "ఇతర పరిశ్రమల మాదిరిగా నిత్యావసర పదార్థాలను ఉత్పత్తి చేసేది కాదు." ఈ వాక్యం తిరిచి చూస్తే నిత్యావసర వస్తువులు వుత్పత్తి చేసే పరిశ్రమలలో ప్రభుత్వం జోక్యం కల్గించుకోవడం "సినిమా మానిసి"కి అంగీకారమైనట్టు ద్యోతకమౌతుంది. మానవునికి తిండి, గుడ్డ అత్యావసరము అయిన వస్తువు లన్నమాట వాస్తవం. కాని కాలగతినిబట్టి మానవుని కనీస అవసరములుకూడా మారుతూవుంటాయని ఒప్పుకోవాలి. పల్లుతోముకునేపుల్ల దగ్గరనుంచీ, స్నానసమయంలో శరీర మాలిన్యాన్ని వదిలించుకునేందుకు సబ్బువరకూ నేడు నిత్యావసరాలలో జమే. ఒకప్పుడు మానవుడు కేవలం పచ్చికూరగాయలు, పచ్చిమాంసం తిని వుండేవాడు. కాని నేడు అతిరుచ్యంగా వండినవస్తువులే అతనికి నిత్యావసరం. ఆనాటి మానవుడు ఆకులతో మానమును కప్పుకొనేవాడు. నేడు మిల్లులలో తయారయిన బట్ట అత్యావసరం. ఒకప్పుడు విలాసవస్తువులుగా పరిగణింపబడిన వస్తువులు కాలగతి ననుసరించి అవసరమయిన వవుతాయి. పగలంతా గాడిదలాగా పనిచేసే కార్మికునికీ, కర్షకునికీ, బ్యాంకు గుమాస్తాకు, స్వల్పాదాయాలమీద ఆధారపడే అనేక యితర వ్యక్తులకూ అల్పవ్యయంతో, సేద దీర్చి, ప్రమాదరహితమైన కనీసపు ఉల్లాసానిచ్చే "సినిమా" అవసరమయినదనడానికి ఎవరికిగాని అభ్యంతరం వుండకూడదు. అట్టి సందర్భంలో సినిమా పరిశ్రమలో ప్రభుత్వం జోక్యం కల్గించుకోడానికి అభ్యంతరం వుండకూడదు గదా!

సినిమాను సాహిత్యంతో పోల్చి, అందులో ప్రభుత్వం జోక్యం కల్గించుకున్నట్లయితే "ప్రతి నావ్యకృత్తులూ, వాంకితీరసజ్ఞతలూ అక్కరకే రాకుండా పోతాయి" అని 'సినిమా మానిసి' వ్యసనపడ్డారు. సామాన్యమానవుని అందుబాటులో లేని సాహిత్యంతో సినిమాను సరిపోల్చి ఏకొద్దిమంది ఉత్కృష్టశోభాభిలాషులైన ధనికులచేతుల్లోనో ఆపరిశ్రమను వదలివేయమనడ మంతటి అపద్దపు వాదన వేరే వుండదు.

"ఫిల్ములు తీయ తలపెట్టేవారు కేవలం ధనార్జనోద్దేశ్యంతోనే అంగుడు ప్రారంభిస్తారు. ఏమాత్రమో కళాభిమానమైనా లేనిదే ఈ పరిశ్రమలోనికి రారు" అని సినిమామానిసి తెలియపరిచారు. ఈయనగారు నయినా వీరు గ్రహించడం మంచిదే. అయితే యిదికూడా ప్రభుత్వం ఈ పరిశ్రమలో జోక్యం కల్గించుకోకూడదనటకే ఒక హేతువుగా నిరూపించ ప్రయత్నించడం కేవలం వితర్క మనిపించుకొనదు. అధికంగా ధనార్జనోద్దేశ్యం, కించిత్ కళాభిమానం నేటి ఫిలిం మొగలాయీలలో ఎక్కువ కనిపించడం వల్లనే వారిమీద హేయత విశ్వాసనష్టములలో కలగడానికి హేతువన్న యథార్థం 'సినిమా మానిసి'కి ఏల స్ఫురించదో!

అయితే, మన ప్రభుత్వం నేడే ఫిలిం పరిశ్రమలో జోక్యం కలిగించుకోగలదా? అన్న సంగతి ఆలోచించాలి. స్వాతంత్ర్యం సిద్ధించి నదిలగాయతు నేటివరకూ పంజాబు కల్లోలములు మొదలుగాగల పెద్ద ఆటంకములు అడ్డు తగిలి, ఉత్సాహోజ్జ్వలిత అభివృద్ధిని చేకూర నివ్వలేదు. పైగా, విజాతీయ ప్రభుత్వం విడిచివెళ్ళిన తుప్పుపట్టిపోయిన పాడుపరిపాలనా యంత్రాన్నే నేటిమన ప్రభుత్వం నడుపుతూ రావలసి వచ్చింది. తుప్పు వదిలించి, చెడినభాగములు మార్చి బాగా నూనె పట్టిస్తేనేగాని అది సరిగా ఉపకరించదు. పెద్ద అడ్డంకులు తీరినంతనే ప్రభుత్వం ఈ పని ముందుగాచని దేశంలోని అన్ని ముఖ్యపరిశ్రమలు క్రమేణా తన అధీనం చేసుకుంటే సర్వతోముఖ పురోభివృద్ధికీ దేశసౌభాగ్యానికీ పూర్తి అవకాశాలు వుంటాయ్. అల్పసంఖ్యాకులయిన స్వార్థపరులగు యజమానుల దయకు ప్రజలను విడచిపెట్టేకంటే ప్రజాప్రభుత్వమే పరిశ్రమలను స్వహస్తగతం చేసుకుని ప్రజోన్నతికి సర్వతోముఖప్రయత్నం చేయడం అత్యావసరవిషయం. "నిర్మాతలు తమ బాధ్యతలను గుర్తించేటట్లు చేయడానికి తగు విధి నిషేధాలు పెట్టవచ్చు" అని సినిమా మానిసి యింకొక సలహాయిచ్చారు. లాభదాయకమైన పరిశ్రమను స్వశ్రేయోభిలాష మూలకారణంగా గల వ్యక్తిగత సంస్థల చేతులలో వదలి విధి నిషేధాలు పెట్టితే పేరిగేది లంచగొండితనం. విషపు పువ్వును మొగ్గగానే త్రెంచివేయడం శ్రేయస్కరం.

నూట ఏబది సంవత్సరాలుగా ప్రభుత్వం వైపు అనుమానంతో చూస్తూవచ్చిన ప్రజ, అకస్మాత్తుగా నమ్మకంతో నేడు చూడలేకపోవచ్చు. కాని విద్యావంతులయిన బుద్ధిమంతులయినా దృక్పథాన్ని త్వరగా మార్చుకోవలసిన అగత్యం నేడు ఎంతగా నయినా వుంది.

## పిన్ని-బాబాయి

(11వ పేజీ తరువాయి)

దాన్లో అడుగెట్టలేదు. తన భావాల్లో తనకి పిల్లలు జీవితంలోనే అక్కర్లేదు. ద్వేషించేవాడు. అల్లాంటివాడు, ఇప్పుడో నలుగురు బిడ్డలు తనకి. కాలం ఎల్లా గడుస్తుందో అన్న తలంపైనా లేకుండా గడిపేస్తున్నారు. 'బాబాయి'అని పిలుస్తారు. ఆడుతున్నారు. వాళ్ళకి తను బానిసగా కట్టేసుకుంటున్నారు. ఈ నాడు వాళ్ళంటే ఏదో నూత్నమైన జాలి, ప్రేమ, అనుభూతి, కల్గింది. అదేత న ప్రపంచంలోకి కొల్పెట్టిస్తుంది.

ప్రొద్దుటే వాళ్ళతోకలసి కాఫీ త్రాగితేనే కాని త్రాగినట్టు వుండేదికాదు. వాళ్ళ సహపంక్తిని భోజనం చేస్తేనేకాని అన్నం తినాలనే అనిపించటంలేదు. సాయంత్రం వాళ్ళతో షికారుకు వెళ్ళి కబుర్లు చెపితేనేకాని, జీవించి వున్నట్టే తట్టదు. ఆఖరుకు వాళ్ళంతా, ఆ ప్రశాంతతలో మైమరచి నిద్రపోయేవరకు నిద్రయినా వచ్చేదికాదు....

'బాబాయి' ఎంత చక్కగా పిలుస్తారు, కాకమ్మకథ వాడు ఎంతబాగా చెపుతాడు, తనూ కథలు చెప్పినప్పుడు విపంచిల్లో ఊ, కొట్టేవాడు.

లక్ష్మి! జ్ఞాపకం వచ్చేది. అప్పటి పరిస్థితుల్లో పిల్లలు అంటేనే ద్వేషించడం అనే భావన చెడుగా తలంచడం లోనే పడ్డాను. ఇప్పుడో...ఈ మారిన పరిస్థితుల్లో, వాళ్ళే ఏదో చైతన్యం, జీవం, జీవితంలో పోసేరు. ఈ జీవనం ఇల్లా వుంటుందని తెలియని పరిస్థితిలోనే లక్ష్మిని గాయం చేసేను.

"రాణీ! మక్కలు 'నా పిలలు కోసమైన రేవుకు రెండు రోజులు ఆయుర్దాయం ఇస్తాడేమో అని ఆశిస్తున్నా...ఓ వెళ...నేనే... నా పిల్లల్ని నవ్వు చూస్తావుకదూ!" స్త్రీ హృదయం ఇల్లా, ఇంతగా ఆక్రోశిస్తూ త్యాగం చెయ్యడానికి సంసిద్ధమై కూర్చుంటుందా?...

లక్ష్మికూడా ఇదే ఆశించి, అందులోనే నిలింపత్వం ఉందని...తన్ని...క్షమిస్తుందా?.. ఈ హృదయం గర్వంతో, పతన సామ్రాజ్యాల పునః ప్రతిష్ఠకు తన, ఆ కృతజ్ఞతతో, ఆ ప్రేమతో ఆరాధనతో స్వీకరిస్తుందా?

లక్ష్మిని తలచుకోకుండానే వుండలేక పోయేడు ప్రతినిముషంలోనూ జ్ఞాపకంవచ్చేది. సంసారం అన్నది ఏమిటో ఒక్క స్త్రీయే అర్థం చెప్పగలదు అన్న భావం రోజు రోజూ నిలవనిచ్చేదికాదు. ప్రతీక్షణం లక్ష్మికోసం వెలితి పడ్డట్టే చేసేది.

లక్ష్మి తనని క్షమించి, తిరిగి స్వీకరిస్తుందా? అఖరుకి అమ్మకోసమైనా, కనీసం ఈ నోరు ముక్క తెలియని పిల్లల కోసమైనా...

ఆరోజున అమ్మ అడిగింది. "నువ్వ వ్రాసిన ఆ పిల్ల వెళ్ళయ్యిందా?"

ఏం చెప్పాలో తెలియకనే ఉత్తరం వ్రాసేడు ..."వంట్లో బాగోలేదు. కనీసం క్షమిస్తా ఒక్క ఉత్తరం అయినా నన్ను చూడ్డానికి రమ్మనమని" సంశయాకులతతోనే పంపేడు...

రెండురోజులు...లక్ష్మి క్షమించి వస్తుందా రాదా?, మథనపడ్డాడు. వస్తుందని హృదయాంతరంలో ఏర్పడ్డ మధురభావన చెప్పేది 'రాదు' అని ఈ మానవ జీవితపు చెడుగంతా నిలబెట్టేది. ఆ మన్యనే బాధపడే కళ్ళు కాయలు కాసేట్టే ఎదురు చూసేడు...

ఆదివారం ...పన్నెండూ....రెండూ.... మూడు....ఆరు....ఎనిమిది....ఘంటలు వెళ్ళిపోయాయి. ఇప్పుడైతే ఉలిక్కిపడి సావిట్లోకి వచ్చేడు.



"చిత్రకళావిశారద" బిరుదంతో సన్మానింపబడ్డ తెనాలి వాస్తవ్యులు శ్రీ గోలి శేషయ్యగారు.

"అబ్బాయి...ఆఖరు దాన్ని కాస్తం అన్నం పెట్టమ్మ...నువ్వు పెడితేనేగాని తిననని మారాం చేస్తోంది" ...వెళ్ళేడు. విభిన్న భావాలో వే మరపులో కలిపాడు..."లక్ష్మి రాలేదు...రాదు. ...తన్ని ఎందుకు క్షమిస్తుంది..." దుఃఖం దుముకుతుంటోంది...ఎందుకు బ్రతికి ఉన్నానా అని నిరాశ పెడుతోంది. 'బాబాయి...అమ్మమ్మ... వంకాయకూర బాగా చేసింది", పెద్దాడు అంటున్నాడు.

'బాబాయి'....తన బిడ్డలు కారు.....వాళ్ళే ఉంటే 'నాన్నా' అనేవారు. చేతులారా, పాపిష్ఠి తలంపుల్లో ఆ సింహాసనంనుండి త్రోయింపబడ్డాడు ఉరి తగిలించుకున్నాడు. ఇప్పుడు ఈ నలుగురూ...ఈ నిరాశ జీవితంలో ...జ్యోతులే అయి మారుస్తున్నారు...కాని తన రక్తం, తన పోలిక పంచుకుని...లక్ష్మి...!

కళ్ళమ్మట నీళ్ళు తిరిగేయి...

"ఏంరా! నాయినా...కంట్లో ఏమైనా పడిందా!" ఆతృతలోనే తుడుచుకుంటున్న రాజాని అడిగింది.

'లేదు' హృదయమే డొక్క పట్టింది... బాధలో తను ఇంకా ఎందుకు బ్రతుకుతున్నాడో కూడా తెలియలేదు....ప్రపంచమే చచ్చిపోయింది......లేచాడు. ఆశ్చర్యంలో తల్లి అచేతనంగానే అయ్యింది.

నీళ్ళు కారుతున్న కళ్ళతోనే సావిట్లోకి వచ్చేడు. ఏడుపు వస్తోంది. తన నైరాశ్యతనం కుమిలిస్తోంది...గుమ్మం దాటుతుంటూనే... "నమస్కారమండీ"—

ఉలిక్కిపడ్డాడు. ఆశ్చర్యంతోనే "లక్ష్మి... నువ్వా?"—

నవ్వింది...'ఓహో...మర్చిపోయే...పిల్లలు అక్కర లేదని...నలుగురు బిడ్డలకు తండ్రులైన వారు కాబోలు..."


దగ్గరగా వస్తూనే...'క్షమిం'...నోరు మూసేస్తూనే...లోపలికి తీయ్యగానే నడిపించింది .. వంటింటి దగ్గరికి వెళ్ళి...'అమ్మా...లక్ష్మి వచ్చిందే...". ఆ శబ్దంలో తుంబురులు మేళవించేరు...

"ఏది నాయనా" కళ్ళజోడు సవరించుకుంటూనే చూచింది...'మా తల్లే' అని లోపలే అనుకుంది.

నల్గురు పిల్లలూ తెల్లబోయే సుళ్ళుప్రింగించేరు. ధైర్యం చేసి..."ఎవరు బాబాయి..." పెద్దవాడన్నాడు.

పొట్ల పువ్వులా చిరునవ్వుతో చూచి... "మీ పిన్ని..."అంతా ఒక్కసారి 'పిన్ని' అనుకున్నారు.


నూతన ప్రింటింగు పాకెట్ ప్రెస్సు



పేర్లు, అడ్రెసులు, వుత్తరాలు, కరపత్రాలు, ప్రోగ్రాములు దీని సహాయంతో అచ్చు వేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లో వుండవలెను. ఖరీదు నెం 91 రు 1/12/-లు; నెం. 92 రు 2/-లు; స్పెషల్ రు 2-8/- శ్రేష్ఠమైనది రు 3/-లు; ప్యాకింగు పోస్టేజి 14 అణాలు. ప్రతి ఆర్డరుతో ఒక ఫ్యాన్సీ బొమ్మంచేతిగడియారం, ఒకలైటు, ఉచితం.

VICTORIA WATCH CO., (X)
Pos Box No. 12216, Calcutta 5.